# వింత వాణి

"బాబూ! 'యూకల్ సాయిబు' బుడ్డి ఉందాండీ?" అని అడిగింది ఒక వయసు మళ్ళినావిడ మందుల షాపులోకి వచ్చి.

ఆ షాపుకే ఎందుకో వెళ్ళిన నేను ఆశ్చర్యపోయా—'ఇన్ని మందులపేర్లు విన్నాను కాని, ఈ సాయిబు మందేవిట్రా!' అని.

ఆ మందులషాపు యజమానికి కూడా, "ఆ! ఉంది!" అంటూ లోపలికి వెళ్ళడంతో నేను మరీ ఆశ్చర్యపోయాను. ఆ మందేమిటో చూద్దామని కుతూహలం ఎక్కువైంది.

లోపలికి వెళ్ళి ఆయన ఒక "యూకలిప్టస్ ఆయిల్ బాటిల్'తో వచ్చారు. ఆవిడ డబ్బు చెల్లించి, బుడ్డి తీసికొని వెళ్ళిపోయింది. నేను ఆశ్చర్యంతో ఆయనవేపూ, ఆ బుడ్డివేపూ, ఆవిడవేపూ, చూస్తూ ఉండిపోయాను.

ఆవిడ వెళ్ళిపోయాక, "ఏమండీ ఆవిడ ఏమని అడిగిందో సరిగ్గా విన్నారా?" అని అడిగాను ఆషాపాయన్ని.

ఆయన నవ్వి "అదో వింత! ఇంకా వింతైనవి వింటూంటాం అలవాటైపోయింది కనుక మాకు అర్థమౌతుంది. 'యూకలిప్టస్ ఆయిల్'నే ఒక మహానీయుడు "ఏప్ గోక్ సాయిబు" అనికూడా అన్నాడు 'ఏవిటి?' అని నేను అడగలేను." అని ఆయన అంటూంటే ఆశ్చర్యంతో వింటూ ఉండిపోయాను.

"'యూడీకొలోను'ని వాళ్ళనుంది - చాలా ఏవిటిలెండి,-దగ్గర దగ్గర అంతమంది 'ఉడుకులాం' అంటారు" అంటూ మళ్ళీ నవ్వారాయన.

కేవలం మందుల్లోనేకాక, మామూలుగా మాట్లాడుకునే చాలా మాటల్ని మనవాళ్ళిలాగే పలుకుతారు.

మా యింట్లో ఒక వంటవాడుండేవాడు. ఓనాడు నేనెక్కడికో బయలేరబోతూంటే వాడెదురై, "మీ 'విష్ణువాస్గి' ఏది బాబూ?" అని అడిగాడు.

'విష్ణువాస్గి' ఏమిటా అని విస్తుపోయా. వాడికో మేనల్లుడున్నాడు. వాడి పేరు 'విష్ణు' వాడి మొహానికో వాచీ ఉండి ఏడవ లేదు. మరి ఈ విష్ణు ఎక్కడినుంచి, దిగొచ్చాడు? అనుకుని, "విష్ణువాచీ ఏమిటోయ్?" అన్నాను

"అదేనండి మా వాచీయే!" అన్నాడు వాడు

అప్పటికి అర్థమయింది నాకు.

"హారి రిస్టువాచీయా? విష్ణువాచీ ఏమిటోయ్" అంటూ నవ్వాను.

మా ఇంట్లోను ఇలాంటి పదజాలం ప్రయోగిస్తూండడంలో అఖండుడు. ఓసారి లెక్కల పరీక్షకి వెళ్తున్నా.

**ఎస్. వెంకటచలం**

"ఇరయ్యాల పరీచ్చేటి బాబూ?" అని అడిగాడు.

"మేథమెటిక్సోయ్!" అన్నాను.

వాడు నోరావలించి, తెల్లమొహంవేసి,



'అందమంతే నాదే...'

చిత్రం: వేమూరి లక్ష్మి

"మేక పెంటికల పరీచ్చేటి బాబూ?" అని అడిగాడు.

నేనోసారి సినిమాకెళ్ళాను. నా వెనకాల ఎవరో గోలపెడ్తూ సినిమా చూస్తున్నారు. మధ్యలో "అబ్బ ఏమి స్వెట్టింగులురా! అనడం మొదలెట్టాడు ఒక సోదరుడు. మరోసోదరుడు, "అబ్బ! దాని 'వేక్షను' ఎంతబాగుందిరా!" అన్నాడు.

స్వెట్టింగులూ, వేక్షనూ బాగానే ఉందనుకున్నా నేను.

కొన్నిరోజుల్లో 'టెంపరరీ కోర్సు'ల్ని 'టెంపరేచరు కోర్సు' లన్నవాళ్ళని కూడా కొంతమందిని చూశా.

* * *

"వాళ్ళమ్మాయికి 'టైపార్టీ' వచ్చిందట!" అన్నారు పొరుగింటి వెంకాయమ్మగారు. ఇదేదో టీపార్టీలాంటిదేమో అనుకున్నా—వివరాలన్నీ అడుగుతే బాగుండదని, ఊరుకున్నా కాని, ఎప్పుడూ వినని ఆ 'పార్టీ' ఏమిటోనని, భలే అనుమానం పట్టుకుంది.

ఆవిడ వెళ్ళిపోయాక, మా అమ్మని, "వాళ్ళ అమ్మాయికి, 'టైపార్టీ' రావడంయేవిటి?" అని అడిగాను.

"టైఫాయిడ్రా!" అంది అమ్మ.

వెంకాయమ్మగారి పార్టీ చాలా బాగుందనుకున్నా.

మాశారూ! మనం 'గాడిదగుడ్డూ, కంకరపీచూ' అంటాం అది ఈ రకమైన 'వింత వాణి'లోంచి పుట్టినదేనని, ఎవరో చెప్పగా విన్నా.

ఇంగ్లీషు "ఫాదర్లు" వాళ్ళమతాన్ని వ్యాపింపజేయటానికి వచ్చిన రోజుల్లో, 'గాడ్, ది గుడ్; కాంకర్ పీస్' అన్న మాటలు తరుచూ వస్తూండేవి. అంటే 'God the good. Conquer peace'. అని ఇంగ్లీషు అర్థమవనివాళ్ళు అదేవిటోనని, ఆసక్తితో వింటున్న కొద్దీ దాని అర్థం మరింత అగమ్యగోచరమైంది. చివరికి వాళ్ళు "గాడిదగుడ్డూ, కంకరపీచూ" అని తేల్చారు.

అక్కణ్ణుంచీ తెలియని దాన్ని గురించి అడిగినప్పుడు, 'గాడిద గుడ్డూ, కంకరపీచూ' అనడం పరిపాటయింది.

'ఎలకసిటీ,' 'కలకటేరు', అన్నవి అనేకం మా వెంకాయమ్మగారి "డిక్షనరీ" లోవే!

ఒకరు 'ఎంకి పాటలు' బహు చక్కగా

పాడతారు. బహిరంగ సభల్లో కూడా పాడుతూంటారు వారు. ఒకసారి మా కాలేజీలో ఆయన మీటింగయింది. ఏదో ఉపన్యాసం ఇవ్వడానికి లాగుంది–పిల్చారు. ఉపన్యాసం అయిపోయాక, శ్రోతలు కోరిన పాటలు కొన్ని పాడతానని చెప్పారాయన.

ఈయన సంగతి కొద్ది కొద్దిగా తెలిసిన ఓ సోదరుడు, సభాస్థలి మధ్యలో నిలబడి, గంభీరస్వరంతో "'ఇంక్ బోటిల్ సాంగ్స్' పాడండి" అని అర్థించాడాయన్ని. హాలు ఎగిరిపోయేటట్టు నవ్వారందరూ! ఆసోదరుడు ఏ సిరా బుడ్డిలోనో గెంతుంటాడు. ఆ ఉప! న్యాసకులు ఒక్క సారి కుర్చీలోంచి లేచి, మా ప్రార్థనలేనా వినకుండా వెళ్ళిపోయారు కోపంతో.

ఇలాగే తెలుగు మాటల్ని కూడా 'వింత గోల'లోకి మార్చేస్తారు.

ఒక రావరో, "ఫలానివారు 'గుజ్జుప్రవేశ' మయారు. విన్నా?" అంటూంటే విన్నా. ఇదేదో 'హాలెన్ ఆఫ్ ట్రాయ్'లో గుజ్జంలా ఉండే అనుకొని, "గుజ్జుప్రవేశమేమిటండీ?" అని అడిగా.

"అజ్ఞానోయ్! కొత్తింటిలోకి వెళ్ళడం. ఈ మాటకి తెలీదూ?" అన్నారు వారు 'గృహప్రవేశాన్ని' 'గుజ్జుప్రవేశం' చేశారన్న మాట.

* * *

మాయింటిపక్క వెంకాయమ్మగార న్నాకి ఆవిడకో దండుకోడలుంది! (కొత్త ఇంగ్లీషు వచ్చినావిడకి!) ఓనాడు ఈవిడకీ, కోడలికీ మధ్య హైడ్రోజన్ బాంబు పేలింది. కోపంలో తిట్టుకోవడం వగైరా వచ్చిన తర్వాత, కోడలు ఇంగ్లీషులో ఏదో అంది. వెంకాయమ్మగారేమో కోడలిదండుతనాన్ని ముక్కుమీద వేలేసుకోవడంకంటె ఏమీ చెయ్యలేక, మా అమ్మతో "చూశారండీ పిన్నిగారూ? ఇది మరీ హద్దుమీరుతోంది! దీని ఇంగిలీషు తగలబడా! నన్నేమందో విన్నారా? 'డుంటాక్! కీచుపిట్టా!' అంది. నేను కీచుపిట్టనా?" అని, పొడికళ్ళని అంతకంటూ పొడిగా ఉన్న శ్వేతవర్ణాంబరంతో తుడుచుకున్నారు.

అసలు ఆ కోడలు "డోంటాక్! కీప్ క్వయిట్!' (Don't talk! Keep quiet!) అంది. Keep quiet, కీచుపిట్టయి, వెంకాయమ్మగారికి 'కీ' పెట్టివదిలింది. ★


# హాయిగా నిద్రపోయి, మీ శక్తిని పునర్నిర్మించుకొనండి




మీ ఆరోగ్యానికి మంచి గాఢ నిద్ర అత్యావశ్యకమైనది. ఎందుకంటే, నిద్రలో శరీరం మెదడు విశ్రాంతి తీసుకొని తిరిగి శక్తితో పునరుద్ధరింపబడతాయి. రాత్రిళ్ళు ఒక గిన్నెడు "ఓవల్‌టైన్" త్రాగేట్లయితే సరియైన నిద్రపట్టుతుంది. అది నరాలను శమనపరిచి, పుష్టికరమైన ఆహారం సులభంగా జీర్ణమయ్యేట్లు చేస్తుంది

ఈ పోషణ, మంచి ఆహార ద్రవ్యములతోను అదనంగా చేర్చబడ్డ విటమినులతోనూ ఏర్పడింది. "ఓవల్‌టైన్‌లో" వున్న విటమిన్ భాగము చాలా ముఖ్యమైనది. రాత్రిళ్ళు పడుకొనబోయే ముందు క్రమం తప్పకుండా రుచికరమైన "ఓవల్‌టైన్" పానీయం అలవాటు చేసుకొనండి

రేడియో సిలోన్ మీద ఓవల్‌టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి (హిందీ 41.72మీటర్లు) శనివారములు రాత్రి 8 నుంచి 8-30 గం లు (ఇంగ్లీషు - 9520 కిలో సైకిల్సు. 31 మీటర్లు) ఆదివారములు రా 8 నుంచి 8-30 గం లు.

ప్రతి డబ్బాలో ఆరోగ్యం వున్నది

## ఓవల్‌టైన్



డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెని (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

JV.499